# మూగఘోషపిరికి

అంగారపతికి ఆగ్రహం వచ్చింది. విజయవాడమీద విరుచుకు పడ్డాడు.

రక్త వర్ణంలోవున్న ఆయన నాలుకలు ఎర్రటి మంటల రూపంలో మధ్యాహ్నం పదకొండు గంటల నుంచీ పట్టణంలో ఒక మూలగా వున్న కృష్ణలంకలో ప్రళయనృత్యం చేయటం మొదలు పెట్టినయ్...

ఇంతలో బాప్టిస్టుపాలెంలో మంటలు లేచాయి ... అంతలో సూర్యారావుపేటలో అగ్నిదేవుడు విలయతాండవం మొదలు పెట్టాడు...

మే నెలలో ఒకరోజు మిట్ట మధ్యాహ్నం...

పట్టణంలోని మూడు పేటలూ దాదాపు ఒక్కసారిగా అంటుకోవటం చూసి ప్రజలు పిచ్చివాళ్ళలాగా రోడ్లమీద పరుగు లెత్తడం మొదలు పెట్టారు.

ఎక్కడి ఫైళ్ళక్కడ పారేసి ఆఫీసులోంచి గుమాస్తాలు సైకిళ్ళమీద ఇళ్ళకు పరిగెత్తుతున్నారు.

దుకాణాలకు తాళాలు బిగించి వ్యాపారస్థులు రిక్షాల్లో బయలుందేరారు.

“అదిగో అక్కడ లేచాయి మంటలు... ఇదుగో ఇటువేపు అంటుకొంది...” అంటూ కేకలు వేసుకొంటూ జనం పరిగెత్తుతున్నారు...

విజయవసంతవిహార్‌లో ఎనిమిదో నెంబరుగదిలో గాఢసుషుప్తిలో వున్న వామనమూర్తికి ఈ బీభత్సం సంగతి ఈషణ్మాత్రమైనా తెలీదు.

విశాఖపట్టణం నుంచి సెకండ్ క్లాస్‌లో రాత్రల్లా ప్రయాణం చేసినా వామనమూర్తి పట్టుమని పదినిమిషాలు నిద్రపోలేదు. నిద్రసంగతటుంచి అసలు వీపు ఆన్చి కూర్చునేందుకైనా అతడికి చోటు దొరకలేదు. బెర్త్ అంచుమీద కాస్త చోటు చేసుకుని రాత్రల్లా కూర్చుని ప్రయాణం చేశాడు.

విజయవాడలో రైలు దిగగానే రిక్షాలో విజయ వసంత విహార్‌కొచ్చి గబగబా మొహం కడుక్కొని చకచకా నాలుగు ఇడీలు-

ఒకకప్పు కాఫీ స్టౌవ్‌చేసి రూములోకొచ్చి బెడ్‌మీద పడుకోగానే వామనమూర్తిని నిద్రాదేవత గాఢంగా ఆవహించింది.

మధ్యాహ్నం పన్నెండయినా, ఒంటిగంటయినా అతనికి మెళుకువ రాలేదు.

వామనమూర్తి గది ముందున్న వరండాలో సర్వర్లు నలుగురు చేరారు.

"ఇవ్వాళ్టితో సూర్యారావుపేట ఆఖరేరా..."

**వేమూరి సుబ్రహ్మణ్యం**

"ఒరే ఒరే అటు చూడు. ఏదో పెట్రోలు బంకు అంటుకున్నట్టుందిరా. మంటలు చూడు..."

"అంతేరా, ఇయ్యాళ ఆసూర్యారావుపేటను బ్రహ్మకూడ రక్షించ లేడు..."

ఆఖరి మాటలు... 'సూర్యారావుపేటను బ్రహ్మ కూడ రక్షించ లేడు...' సరాసరివెళ్ళి వామనమూర్తి మెదడును తొలిచినాయ్.

అంత నిద్రా ఒక్కసారిగా పటాపంచలై పోయింది. వామనమూర్తి తపిమని లేచి కూర్చున్నాడు. ఒక్క ఉదుటున తలుపు తెరుచుకుని బయటికొచ్చాడు.

విజయవసంత విహార్‌కు, సూర్యారావుపేటకు అట్టే దూరం లేదు అక్కడి మంటలు ఇక్కడికి భీకరంగా కనిపిస్తున్నై.

తన కంపెనీ పనిమీద వామనమూర్తి అనేక సార్లు విజయవాడ వచ్చాడు. వచ్చినప్పుడల్లా రెండు మూడు రోజులున్నాడు. ఈ పట్టణంలో అతడిపని ఎవరో కొందరు హోల్ సేల్ వ్యాపారస్థులతో మాట్లాడి వెళ్ళటమే. అందువల్లనే సూర్యారావుపేట ఎక్కడుందో ఎట్లా వుంటుందో ఏమిటో అతడికేమీ తెలియదు.

"ఏమోయ్ సూర్యారావుపేట అదేనా?" అని ఒక సర్వర్‌ను అడిగాడు వామనమూర్తి.

సర్వర్ ఇటు తిరిగి చూడనైనా చూడకుండా "ఆఁ అదేనండీ" అన్నాడు.

వామనమూర్తి ఆ మాటలు వినటంతోనే కంపించి పొయ్యాడు. "అమ్మో అంతంత మంటలు! లలిత వాళ్ళేమయ్యారో ..." వామనమూర్తి గిరుక్కున వెనక్కి తిరిగి గదిలోకొచ్చి సబ్బు,టువల్ తీసుకుని బాత్ రూములోకి పరిగెత్తాడు.

నెల రోజుల క్రితం వరకు లలితా వాళ్ళ కుటుంబం విశాఖపట్టణంలో వామనమూర్తి అద్దెకుంటున్న ఇంటి పక్క వాటాలో కాపురం వుండేది

అప్పుడు వామనమూర్తి లలితను గాఢంగా ప్రేమించాడు లలితా అంతే

● ● ●

వాళ్ళది మూగప్రేమ వాళ్ళ ప్రేమాయణం ఆరు నెలలలోనూ ఒక్కసారైనా వాళ్ళు మాట్లాడుకోలేదు.

అటు వామనమూర్తి కుటుంబం అద్దెకుంటున్న భాగానికి, ఇటు లలితావాళ్ళు అద్దెకుంటున్న భాగానికి ప్రహరీగోడ ఒక్కటే అడ్డం.

లలిత ఏదో కూనిరాగం తీస్తూ మల్లెపూలు కోసుకొంటుంటే ఇటు పక్క వామనమూర్తి తమ పెరట్లో నిల్చుని తల్లి నాటిన గోంగూర, తోటకూర, పచ్చిమెరప, మెంతికూర మొక్కలను పరిశీలిస్తుండేవాడు.

పొట్టిగా వున్న ప్రహరీగోడ మీది నుంచి లలితా, వామనమూర్తీ ఒకరి కొకరు కనబడుతుండేవారు. మధ్య మధ్య కళ్ళూ కళ్ళూ కలుసుకొన్నప్పుడు యిద్దరూ చిరునవ్వు నవ్వుకొంటుండేవారు.

అతడు తనను పలుకరిస్తాడేమోననే ఆశతో లలిత ఎన్నోసార్లు ఏదో పని వున్నట్టుగా గోడ దగ్గర కొచ్చి నిల్చునేది!...

తమను ఎవరన్నా చూస్తున్నారేమోనని వామనమూర్తి హడలెత్తిపోయేవాడు

వామనమూర్తి డ్రస్ చేసుకుని ఆఫీసుకు బయలుదేరినప్పుడు లలిత వొచ్చి తమ గుమ్మంముందు నిల్చునేది. సాయంత్రం ఆఫీసు నుంచి అతడు తిరిగొచ్చినప్పుడు ఆమె చిరునవ్వుతో గుమ్మం ముందు హాజరు.

పచ్చటి పసిడిరంగుతో సన్నగ లతలాగా వుండి మధురంగా కూనిరాగాలు తీసే ఆ అమ్మాయిని చూస్తుంటే వామనమూర్తి హృదయం గంతులు వేసేది. లలితకు ముందు పళ్ళలో ఒకటి ఎత్తు అయితేనేం? ఎప్పుడూ చిరునవ్వుతో వుండే ఆమె ముఖానికి అదీ ఒక శోభ చేకూర్చేది.

రాత్రి పూట భోజనం కాగానే వామనమూర్తి కావాలని ఆ వీధిలో వున్న కిళ్ళీకొట్టు దగ్గరికెళ్ళి కిళ్ళీ నములుతూ అరగంటసేపు నిల్చునేవాడు. అంతసేపూ లలిత ఏదో నెపంతో తమ గుమ్మంలో కొచ్చి నిల్చునేది.

ఈ విధంగా సాగుతున్న వాళ్ళ మూగ ప్రేమాధ్యాయంలో లలిత అన్నయ్య కామేశ్వరరావు విలన్ లాగా వొచ్చి పడ్డాడు.

ఆ రోజు లలిత అటువేపు నిల్చుని "అందాలా రాముడూ యిందీవర



శ్యాముడూ...' అంటూ మధురం కూని రాగం తీస్తూ మల్లెపూలు కోస్తోంది.

ఇటువేపు వామనమూర్తి యథా ప్రకారం తోటకూర మొక్క మీద రిసెర్చి సాగిస్తున్నాడు.

ఇంతలో కామేశ్వర్రావు పెరట్లోకొచ్చాడు. అటు వామనమూర్తినీ, యిటు చెల్లెల్నీ చూశాడు. అతడికి పట్టలేని కోపం వచ్చింది. 'లలితా, బుద్ధిలేదూ? ఏమిటా పాటలు?

సిగ్గులేదూ ? ఇంట్లోకి పోవేం ?' అంటూ కసిరాడు

ఆ అమ్మాయి పేరు లలిత అని యిప్పటికి తెలిసింది వామన మూర్తికి

లలిత కిక్కురు మనకుండా యింట్లో కెళ్ళింది. వామనమూర్తి తన రిసెర్చి చాలించి గదిలో కొచ్చి పడ్డాడు.

ఒక్కసారి లలితతో మాట్లాడాలనీ తన ప్రేమను గురించి తలితో చెప్పాలనీ, లలిత తండ్రిదగ్గర కెళ్ళి 'తమ సంగతి' మాట్లాడాలనీ ఎన్నెన్ని రకాలుగానో ఎన్నెన్ని సార్లో అనుకొనేవాడు. కాని అతడి లోని పిరికితనం ఏదీ చేయకుండా ఎప్పుడూ అతడిని కాపాడుతుండేది.

ఆ రెన్నెల్ల పాటు మాటా పలుకూ లేకుండా సాగిన వారిప్రేమ ఒక్క రోజు హఠాత్తుగా అంతమైంది. ఆ రోజు పొద్దునే లలిత తండ్రి గోపాల రావు, అన్నయ్య కామేశ్వరరావు కలిసి ఇంట్లో సామానులను బంగీలు కట్టేస్తున్నారు. ఒక లారీవొచ్చి ఇంటి ముందు నిల్చున్నది.

ఇల్లు మారుతున్నారో, ట్రాన్స్ఫరే అయిందో' అనుకొంటూ పొద్దుటినుంచీ వామనమూర్తి మథన పడుతున్నాడు. ఒకటి రెండుసార్లు గోడపైనుంచి లలిత ముఖంలోకి చూశాడు ఆమె ముఖంలోని పి

రం మనస్సును వికలం చేసేటట్టు కనబడుతోంది. ఆమె కళ్ళు ఏవో సైగలు చేశాయి. అవి వామన మూర్తికి అర్థంకాలేదు.

వామనమూర్తి ఆ రోజు ఆఫీసుకు సెలవు పెట్టేశాడు.

అవతల లలిత ఇంట్లో సామానం తటినీ లారీలోకి ఎక్కించి పంపే శారు. మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత వామనమూర్తి ఎట్లాగైనా సరే ఒక్కసారి లలితతో మాట్లాడా లని గోడదగ్గర కొచ్చినిల్చున్నాడు తోటకూర మొక్కను సవరిస్తూ రెండుసార్లు గట్టిగా దగ్గాడు.

ఈ అవకాశం కోసమే కాచు కుని వున్నట్టుగా లలిత మరుక్షణమే గోడదగ్గరికొచ్చి నిల్చుంది. వామన మూర్తి ఆమె వేపు ఆత్రుతతో చూశాడు. అతడి నోటిలోంచి మాట పెగల్లేదు. గొంతు తడారిపోయింది

"నాన్నగారికి విజయవాడ ట్రాన్స్ఫర్ అయింది. వెళ్ళిపోతు న్నాం. అక్కడ సూర్యారావుపేట లోనట ఇల్లు తీసుకొన్నారు సాయంత్రం వెడుతున్నాం" అనేసి లలిత చరచరా ఇంట్లోకి వెళ్ళింది.

"సూర్యారావుపేట" అన్న పేరును జన్మలో మర్చిపోలేనంతగా అతడు మనసులో మననం చేసుకొన్నాడు

లలిత వెళ్ళిపోయిన తరువాత

చాతే నెల రోజుల్లోనూ అతడుపడ్డ

మనోవ్యథ దుర్భరం తాను కొంచెం చొరవ చూపించి వుంటే లలిత శాశ్వతంగా తన దయ్యేదేమో? లలిత పాటి చొరవ తాను చూపలేక పోయ్యాడు. తన పిరికితనాన్ని మనస్సులో తిట్టుకొన్నాడు... అసహ్యించుకొన్నాడు.

'ఏమంటడి! మీ ఆవిడని ఆస్పత్రి నించి తీసుకొచ్చారా? అబ్బాయా అమ్మాయా?

చెప్పుకోండి చూద్దాం'

అబ్బాయి!'

'కాదు

అమ్మాయి!'

'అరె కనుక్కున్నారే? ఎవరో మీకు చెప్పి వుంటారు

నెలరోజులకుగాని విజయవాడ వెళ్ళే అవకాశం లభించలేదతడికి. ఊతడవ ఎలాగైనాసరే సూర్యారావుపేటలోని లలిత ఇల్లు కనుక్కొని ధైర్యంచేసి వాళ్ళనాన్నగారిని కలుసుకొని "అడిగెయ్యాలని" శపథం చేసి మరీ రైలెక్కాడు వామనమూర్తి...

● ● ●

"వామనమూర్తి" అని అతడి తండ్రి కొడుక్కు తాతయ్య పేరు పెట్టినా, ఇతడు ముటుకు అరడుగుల ఎత్తుతో, ఎత్తుకు తగిన లావుగా వుంటాడు. చేసేది రిప్రెజెంటెటివ్ వుద్యోగంగాబట్టి ఎప్పుడూ నీటుగా డ్రస్ చేసుకొంటూ ట్రిమ్‌గా వుంటాడు.

టకప్‌చేసి బూట్లు వేసుకుని, గడికి తాళం పెట్టి రోడ్డుమీది కొచ్చాడు వామనమూర్తి. ఎదురుగా వెళుతున్న ఖాళీ రిక్షాను ఆపి ఎక్కి కూర్చుని 'సూర్యారావుపేట పోనీయ్' అన్నాడు.

రిక్షా 'జంయ్' మంటూ సాగిపోయి విజయాటాకీసు దగ్గరి కొచ్చి తపీమని ఆగిపోయింది అక్కడికి ఓ రెండువందల గజాల అవతల అగ్నిదేవుడు ప్రళయ నృత్యంచేస్తున్నాడు. విజయాటాకీసు నుంచి నడిచి వెళ్ళటమే అసంభవంగా వుంది. జనం ఒకళ్ళమీద ఒకళ్లుపడుతూ అటూ ఇటూ పరిగెత్తుతున్నారు.

అరుపులు, గోల, కేకలూ, ఏడుపులూ, పెడబొబ్బలతో, పొగతో కప్పబడిపోయిన ఆకాశంతో, మంటల్లో పేలిపోతున్న పెంకులూ, పగిలిపోతున్న వెదురు బొంగుల

శబ్దంతో ఆ ప్రాంతం అంతా నా నా బీభత్సంగా వుంది

రిక్షాదిగి, రిక్షావాడి చేతిలో పావలాకాసు పెట్టి ముందుకు సాగిచాడు వామనమూర్తి.

చుట్టూ అలుముకున్న బీభత్సాన్ని రెండు నిమిషాలసేపు నిర్ఘాంతపోతూ చూస్తూ నిల్చున్నాడు. అంతే. అంతలో 'లలిత, లలిత' అంటూ అంతరాత్మ గోలచేయటం మొదలు పెట్టింది.

ఎటు పోవాలో వామనమూర్తికి తెలీదు.

'ఆc! ఒక రోజంతా సూర్యారావుపేట గాలిస్తే లలితా వాళ్ళ ఇల్లు దొరక్కపోతుందా ?' అని రైల్లో తనకుతాను ధైర్యం చెప్పుకొన్నాడు.

ఎదురుగా కనిపించిన రోడ్డు వెంట నడక సాగించాడు. జనాన్ని తోసుకుంటూ, తప్పుకుంటూ, నడుస్తూ రోడ్డుకు కుడి ఎడమ వేపుల వున్న చిన్న చిన్న సందుల్లోకి తేరిపార చూస్తూ వెడుతున్నాడు వామనమూర్తి. ఇంత బీభత్సం జరుగుతుంటే లలిత వాకిట్లోకివచ్చి నిల్చోక పోతుందా అని అతడి ధీమా! (ఆమె యిల్లు ఈ ప్రాంతంలో వుంటే సంగతి.)

తంతే బూరెల గంపలో పడిన సామెతగా అతడికి అదృష్టం కలిసొచ్చింది. ఒక సందులో డాబా


# శ్రీరామకృష్ణ ప్రకృతి ఆశ్రమము

## భీమవరం [ప. గో. జిల్లా]

స్వర్గీయ వేగిరాజు కృష్ణంరాజుగారిచే 1937 వ సంవత్సరమున స్థాపింపబడి అఖిలభారత ప్రశస్తిగన్న ఈ ఆశ్రమములో అన్ని రకముల దీర్ఘ తరుణ వ్యాధులకు ప్రకృతి వైద్యము చేయబడుచున్నది. ఇచ్చటి నుండి "ప్రకృతి జీవన్" అను ప్రకృతివైద్య, యోగ, నైతిక, అధ్యాత్మిక మాస పత్రిక, ప్రకృతి వైద్య, అధ్యాత్మిక గ్రంథములు ప్రచురింప బడుచున్నవి. పూర్తి వివరములు కావలసినవారు 15 పైసల స్టాంపులు పంపుచు పై చిరునామాకు జాబువ్రాసి తెలిసికొన వచ్చును.

ముందు రోడ్డుమీద సామానులూ, వాటి పక్కన లలిత కనిపించింది

పెంకుటిళ్లలో వున్నా, డాబాలలో వున్నా ప్రతివాళ్లూ తమ తమ సామానులను తెచ్చి రోడ్డుమీద పడేస్తున్నారు. పూరిళ్లయితే తాటాకులు తీసి కింద పడేస్తున్నారు. పెంకుటిళ్ల పైకి ఎక్కి నీళ్లు గుమ్మరిస్తున్నారు.

లలిత కనిపించగానే బ్రేకులు వేసినట్లు వామనమూర్తి ఆగిపోయ్యాడు. అకస్మాత్తుగా కలిగిన సంతోషంలో ఏమి చేయటానికీ తోచక రెండు నిమిషాలు ఆమెవేపే పిచ్చిగా చూస్తూ నిల్చున్నాడు. ఆ స్తబ్ధత రెండునిమిషాలే. అంతలోనే తేరుకున్నాడు. ఆవీధిలోకినడిచాడు. లలితవాళ్ళ ఇంటికి కొద్దిగా ఇవతల వున్న చిల్లరకొట్టుముందు నిల్చున్నాడు.

వామనమూర్తిని చూడగానే లలితకళ్లు సంతోషంతో,ఆశ్చర్యంతో మిలమిల లాడాయి. ముఖం వికసించింది.

సంతోషంతో ఏదో అనబోయి తమాయించుకొన్నది.

ఏదో ఆవేశంతో వామనమూర్తి లలిత వైపు నాలుగు అడుగులు వేశాడు ..

ఇంతలో దురదృష్టం ఎదురు రానే వచ్చింది.

అటువేపునుంచి కామేశ్వర్రావు వచ్చాడు. వస్తూనే వామనమూర్తిని చూశాడు. తెల్లబోయ్యాడు. ఆ తర్వాత మనస్సులోనేమండిపడ్డాడు. వామనమూర్తికి పదిగజాల అవతల నిల్చుని మరోనడివయస్కుడితో "అగ్ని ప్రమాదాలు కావుగానండీ, అడ్డమైన వాళ్ళంతా ఇక్కడే చేరుతున్నారండీ" అన్నాడు గట్టిగా.

"నిజమేనండీ, ఇళ్లు తగలబడుతుంటే చోద్యం చూడటానికని వొచ్చినట్టే వొచ్చి చేతికందినవి పట్టుకు పోతుంటారు."

"అందుకేనండీ, కొత్తవాళ్లెవరినీ ఈ వీధిలోకి రానీయకుండా వుంటేసరి. అనుమానం వున్న వాళ్లను పోలీసులకు అప్పచెబితే సరిపోతుంది" అన్నాడు కామేశ్వర్రావు తీక్షణంగా.

వామనమూర్తి కాళ్ళలో వొణుకు పుట్టింది. ఒళ్లంతా చెమటపట్టింది. ఈ విలన్‌గాడు తనను పోలీసులకు అప్ప జెప్పినా చెబుతాడు!

వామనమూర్తి అక్కడి నుంచి కదిలి లలిత పక్కనుంచే చకచకా వెళ్లిపోయ్యాడు

ఆ సాయంత్రం అయిదు గంటలకు వామనమూర్తి ఆ వీధి కొచ్చి ఓ పావుగంటసేపు అటూ యిటూ తారట్లాడాడు. లలిత కనబడలేదు.

నిశతోరా హోటలుకు తిరిగొచ్చాడు.

రాత్రి ఎనిమిదిన్నరకు వామనమూర్తి భోజనం చేశాడు. గదిలోకి వచ్చి కూర్చున్నాడే కాని అతడి మనస్సు మాత్రం లలిత చుట్టూ తిరుగుతోంది. లలితా లలితా అని ఆక్రోశిస్తోంది.

'విశాఖపట్టణంలోలాగే ఇప్పుడు గూడ లలిత తాను వొస్తాడని గుమ్మంలో ఎదురు చూస్తూ నిల్చుంటుందేమో?' అన్న ఆలోచన అతడికి కలిగింది. అంతే. వామనమూర్తి చటుక్కున కుర్చీలోంచి లేచాడు. అట్లాగే నైట్ డ్రెస్‌లో, భుజంమీద ఓ టర్కీ టవల్ వేసుకుని జేబులో ఇంత చిల్లర వేసుకొని గదికి తాళంపెట్టి బయటికొచ్చాడు వామనమూర్తి.

కొన్ని ఆశలకు, భావాలకు, ఆలోచనలకు బలమైన ఆధారాలు వుండనక్కరలేదు. అవి యథార్థం అయి తీరుతాయని మనస్సుకు గట్టిగా నమ్మకం ఏర్పడుతుంది!...

వామనమూర్తి రోడ్డు మీదికి వొచ్చాడు. కిళ్ళీ వేసుకొన్నాడు. ఆ తర్వాత పక్కనే వెడుతున్న రిక్షాను ఆపి ఎక్కి కూర్చున్నాడు. 'విజయాటాకీస్ దగ్గరకు పోనీయ్' అన్నాడు.

● ● ●

విజయవాడలో సంభవిస్తున్న ఈ అగ్నిప్రమాదాలు కాకతాళీయంగా జరుగుతున్నవి కావనీ, ఎవరో కావాలనిచేస్తున్న పనేననిపట్టణంలో అందరూ అనుకోవటం మొదలు పెట్టారు. 1964లో లాగా మళ్ళా ఘోరాలు జరుగుతాయేమోనని ప్రతివాళ్లూ వొణికిపోతున్నారు.

పగలు పరవాలేదు. అందరూ మెళకువతోనే వుంటారు. రాత్రుళ్ళు నిద్రాదేవి వొడిలో ప్రతివాళ్ళు గాఢ సుషుప్తిలో మునిగి వుండగా ఎవరన్నా ఏ అఘాయిత్యాన్నైనా తలపెడితే? పైగా పట్టణంలో ఒక రకాల వదంతులు వ్యాపించి వున్నాయి.

ఈ రాత్రికి సత్యనారాయణపురం ఖాళీ... రేపు రాత్రికి బావాపేట అఖరు... గాంధీనగర్ పని ఆ తరువాత... అంటూ గోడలమీద రాస్తున్నారట... కరపత్రాలు. పంచిపెడుతున్నారట... ఎవరి దగ్గరో ఆదేదో పౌడర్ దొరికిందట...ఇలావున్నాయి వదంతులు.

పట్టణంలోవున్న పోలీసులకు తోడుగా పరాయి ప్రాంతాలనుంచి పోలీసులు వ్యాన్‌లలో వొచ్చారు. అప్పటికీ ప్రజలకు సంతృప్తి కలుగలేదు. ఏ వీధిలోనివాళ్ళు ఆ వీధిలో సంఘాలుగా ఏర్పడి కాపలా కాస్తున్నారు కర్రలు పుచ్చుకుని రాత్రుల్లా

'హారాహుషార్ పీలా హుషార్' అంటూ వలంటీర్లు తిరుగుతున్నారు.

రాత్రి పదిమోది దాటితే చాలు, ప్రతివాళ్ళనూ నిలవేసి ఎక్కడినుంచి వస్తున్నారో, ఎక్కడికెడుతున్నారో ఆరాతీసిన తరువాత గాని పోనీయటం లేదు. సైకిల్ మీద వెడుతున్నా సరే, కార్లలో పోతున్నా సరే, జీపులలో ప్రయాణం చేస్తున్నా సరే ఈ వలంటీర్లు ఆపి ఆరా తీస్తున్నారు.

జడ్జి :- సూర్యకాంతంగారూ, తమరు దొంగను పట్టినందుకు ప్రభుత్వంవారు బహుమతి ఇవ్వవలసిందే. కానీ అతన్ని మళ్ళీ ఎందుకూ పనికి రాకుండా చితక్కొట్టేశారు. అందుకు మీకు జరిమానా వెయ్యవలసివస్తోంది. ఈ విషయంలో మీరు చెప్పుకోనేదేమైనా ఉందా?

సూర్య :- చిత్తం. అంతలా కొట్టక పోదును గానండి; మా ఆయనే కాబోలని ధైర్యంగా ...

సత్యనారాయణపురం, గాంధీనగర్, బాషాజీపేటలలో కాపలా కాస్తున్న వలంటీర్లకు రాత్రిళ్లు ఉత్సాహం యివ్వటానికి, వాళ్లు రాత్రంతా మేల్కొని వుండేట్టు చేయటానికి సత్యనారాయణపురం రైల్వేస్టేషన్ దగ్గర ఒక డాబాలో మైక్ ఏర్పాటు చేశారు. అక్కడ నిరంతరం సినిమా రికార్డులు వేస్తున్నారు. మధ్య మధ్య 'హారా హుషార్ ... బాషాజీపేట పౌరులారా, సత్యనారాయణపురం ప్రజలారా, గాంధీనగర్ నివాసులారా, వలంటీర్లూ హారాహుషార్ ... నిద్రపోకండీ. మేలుకుని వుండండీ .. కాపలా కాయండీ ... పగలు జరిగిన సంగతులు [illegible] [illegible] రానివ్వకండి. ప్రతివాళ్ళనీ ఆపి పరిశోధించి, ప్రశ్నలు వేసి, మీకు సంతృప్తి కలిగితేనే వదిలేయండి. ఏ మాత్రం అనుమానం కలిగినా వాళ్ళను తీసుకువెళ్ళి పోలీసులకు అప్పచెప్పండి...' అంటూ ఒక కంఠం మైకులో ఉద్బోధిస్తోంది.

ఈ హంగామా చూసి వాసుదేవమూర్తి జంకాడు. కొద్దిగా భయపడ్డాడు. అయితేనేం? ఒక రూపం అతడి మనస్సులో స్థిర నివాసం ఏర్పరుచుకుని తక్కిన భయాలన్నిటినీ పారదోలింది.

విజయాటాకీస్ దగ్గర రిక్షాదిగి

వామనమూర్తి లలితా వాళ్ళ ఇల్లున్న వీధి వేపుగా మెల్లిగా బయలుదేరాడు. జేబులోంచి సిగరెట్ పెట్టెతీసి సిగరెట్ వెలిగించాడు. పెట్టెలో సిగరెట్లన్నీ అయిపోవటంచేత పెట్టె అవతల పారేశాడు.

వామనమూర్తి మెయిన్ రోడ్డు మీదనుండి సందులోకి తిరగటం వీధి లాంతరుస్తంభందగ్గర నిల్చున్న అరడజను మంది వలంటీర్లు చూశారు.

"ఒరే అతడెవరో మళ్ళా వస్తున్నాడురా. మధ్యాహ్నం వచ్చాడు. సాయంత్రం వచ్చాడు. పొద్దుగంతా అటూఇటూ తిరిగాడురా. మళ్ళా ఇప్పుడు..." అన్నాడు వాళ్ళలో ఒకడైన వెంకటేశ్వర్లు. అతడు రెవిన్యూ డిపార్ట్మెంటులో అటెండరు.

"అప్పుడా నేను చూసినాను. ఇయ్యాళ ఇంటికాడనే వుండాను గదా. సాలాసార్లు యీ దిలో తచ్చాడుతూ కనిపించాడు. చూస్తే ఈ ప్రాంతాలకు చెందినవాడులా అగపడలేదు" అన్నాడు కోదండపాణి. అతడు ప్రెస్ లో కంపోజిటరు.

ఈ వలంటీర్ల జట్టులో కామేశ్వర్రావు కూడ వున్నాడు. అతడు వామనమూర్తిని చూశాడు. "రాస్కెల్. విశాఖలోనే వీడు నా చెల్లెలి మీద కన్నేశాడు. మళ్ళా ఇక్కడా దాపురించాడు" అని అతడు మనస్సులోనే పళ్ళు కొరికాడు. "ఇన్నిసార్లు పరాయివాడు మన వీధిలో ఎందుకు తిరుగుతాడు? ఇందులో ఏదో మోసం వుంది. వాడిని తీసికెళ్ళి పోలీసులకు అప్పచెబితే సరి" అన్నాడతడు కోపంతో.

ఇంకేముందీ? "పదండి, పదండి"



అంటూ వలంటీర్లు ముందుకు నడిచారు.

"పి శ్ర వాలకం దూరంనుంచే చూశాడు వామనమూర్తి. 'అసలే పిచ్చ పిచ్చ మంటున్న అతడి గుండెలో బండరాళ్ళు పడ్డాయి. అటుపక్కనుంచి మైకులో "వలంటీర్లూ పారాహుషార్ ... కొత్త వాళ్ళను వదిలిపెట్టకండి ... అనుమానం వున్నవాళ్ళను పోలీసులకు అప్పచెప్పండి ..." అన్న హెచ్చరికలు అతడికి భయంకరంగా వినిపిస్తున్నాయి ...

అతడి కాళ్ళలో వణుకు పుట్టింది. వెనక్కు తిరిగి వెళ్ళిపోదామా అని కూడ అనుకొన్నాడు. "ఓయ్ దేవుడా లలితను చూడాలనే బుద్ధి యిప్పుడెందుకు పుట్టించావయ్యా!" అని దైవాన్ని తిట్టుకొన్నాడు.

ఇంతలో వలంటీర్ల బృందం అతడి దగ్గరకు రానే వచ్చింది. "ఏయ్ మిస్టర్. ఎవరు నువ్వు? ఎవరి కోసం?" అంటూ గద్దించాడు కోదండపాణి.

వామనమూర్తిని చుట్టుముట్టి అరుస్తూ నిల్చున్నారు. అతడి నోటి వెంట మాట పెగలేదు. "ఈ వీధిలో మా బంధువులు వుండాలి... ..." అన్నాడు. నూతిలోంచి వచ్చినట్టుగా వున్నాయి అతడి మాటలు. కొంచెంసేపు నిస్సహాయంగా కామేశ్వరావు వైపు చూశాడు.

"బంధువులా? ఎవరూ?" అన్నాడు కామేశ్వరరావు కర్కశంగా.

"అసలు మీదే వూరు?" అని అడిగాడు వెంకటేశ్వర్లు.

"విశాఖపట్నం."

"విశాఖపట్నమా! బందుగులుంటే ఈడకొచ్చినావా? లుంగీ బనీనూ యీటితోనే బందుగుల్ను సూడ్డానికి వచ్చినావా? పోలీసు స్టేషనుకు పద. ఆడనే తేలిపోద్ది" అన్నాడు కోదండపాణి కోపంతో.

ఉదయం సంభవించిన అగ్నిప్రమాదం ఎవరో విద్రోహుల చర్యేనని అక్కడివారి గుండెలు మండిపోతున్నాయి. ఏ కాస్త అనుమానం వున్న వ్యక్తి కనబడ్డా మండిపడుతున్నారు.

"పోలీసులు" అన్నమాట చెవిన పడగానే వామనమూర్తికి హఠాత్ జ్ఞానం నశించింది. తనచుట్టూ ప్రపంచం గిర్రున తిరుగుతున్నట్టుగ వుంది.

గిర్రున వెనక్కు తిరిగి గబగబా అంగలు వేసుకొంటూ బయలుదేరాడు.

"ఏయ్ మిస్టర్ ఆగు" అంటూ వలంటీర్లు వెంటపడ్డారు.

వామనమూర్తి పరుగు మొదలెట్టాడు!

"పట్టుకోండి, పట్టుకోండి" అంటూ వెనకాల వలంటీర్లు వెంటపడ్డారు

వామనమూర్తికి జ్ఞానేంద్రియాల

లని నేరం మోపేశాయి. పిచ్చి వాడిలాగా శక్తికొద్దీ పరిగెత్తుతున్నాడు. ఇంతలో ఎదురుగా వస్తున్న బీటుపోలీసు పరిగెత్తుతున్న వామనమూర్తిని, వెనక తరుముకు వస్తున్న వలంటీర్లను చూశాడు.

పరిగెత్తుతున్న వామనమూర్తి కోక్కాకి అంది పుచ్చుకుని "ఆగు" అన్నాడు.

గర్జనలాంటి ఆ అరుపుని ఆరడుగుల వామనమూర్తి ఠపీమని నిల్చిపోయ్యాడు

ఎదురుగా పోలీసు కానిస్టేబులు.

వామనమూర్తికి చుట్టూ ప్రక్క మనుషులు, మేడలు, లైట్లూ, వాహనాలు ఏవీ కనిపించటం లేదు. అంతా అలుక్కు పోయినట్టుగా వుంది.

ఇంకా నిద్రపోని ప్రపంచం చేస్తున్న రొద వినిపించటం లేదు.

పంచేంద్రియాలూ పనిచేయటం లేదు.

జీవచ్ఛవంలాగా పోలీసు చేతిలో చిక్కి నోటమాట లేకుండా నిల్చుండి పోయ్యాడు...

□□□


## లివర్ వ్యాధియా?

ఇందుకు తగిన చికిత్స

**జమ్మివారి లివర్ క్యూర్**



బిడ్డల యొక్క లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము

జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4

బ్రాంచీలు బెంగుళూరు-2 కుంబకోణం

తిరుచిరాపల్లి 2 హైదరాబాద్-20